# శ్రీవేంకటేశ పదములు



సంగీతం :

'తిరుమల తిరుపతి దేవస్థానముల'

అస్థాన విద్వాంసులు

శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

శాంతా వసంతా ట్రస్టు
హైదరాబాద్

# శ్రీవేంకటేశ పదములు

## సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

| కీర్తన | గానం |
|---|---|
| 1. అందుకే మెచ్చవద్దా | గరిమెళ్ళ అనిలకుమార్ |
| 2. ఎంచి చూపితే నివె | గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ |
| 3. కంకణ మిదిగో | గరిమెళ్ళ అనిలకుమార్ |
| 4. అన్ని పనులు వెనక | గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ & ఆర్.బుల్లెమ్మ |
| 5. ఎంతా సేసినా సేయనీ | ఆర్.బుల్లెమ్మ |
| 6. ఏటిపొందు లేటిగుణము | గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ |
| 7. ఇంత నేర కుండినదే | గరిమెళ్ళ అనిలకుమార్ |
| 8. నీకే తగునయ్య | గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ |
| 9. ఇంతగా జేసితి | ఆర్.బుల్లెమ్మ |
| 10. ఇన్నియు కొత్తలు తోచె | గరిమెళ్ళ అనిలకుమార్ |
| 11. అవునయ్యా లెస్స | ఆర్.బుల్లెమ్మ |
| 12. ఎట్టుగలిగె.... | గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ |

# 1. అందుకే మెచ్చవద్దా

గానం : గరిమెళ్ళ అనిలకుమార్ రాగం : మాధ్యమావతి

పల్లవి : అందుకే మెచ్చవద్దా - అతివె నీవు
పొందు మరగినవాని - పోర మరి తగవా?
॥ అందుకే ॥

చరణం: పిలిచి నప్పుడె వచ్చె - పెనగితే లోనాయ
చల మేల సేసేవే - సరసునితో
వెలినెంత సేసినాను - వేళ దప్పునియ్యడు
తలపులో నున్నవాని - తప్పు లెంచ తగవా?
॥ అందుకే ॥

చరణం: నవ్వినప్పుడె నవ్వె - ననువున మెచ్చుసేసె
రవ్వ లేల సేసేవే - రమణునితో
యెవ్వతె పెండ్లాడినా - నిరవుతో నగరే
వువ్విళ్లూరించే వాని - నొద్దన తగవా?
॥ అందుకే ॥

చరణం: కూడినప్పుడె కూడె - కూరిమికి సంతోషించె
వీడ నేలాడేవే శ్రీ - వేంకటేశ్వరుని
వీడె మెవ్వ తిచ్చినా - విడువడు నీ కౌగిలి
జోడై కూడినవాని - శోధించ దగవా?
॥ అందుకే ॥

## 2. ఎంచి చూచితే నివె

గానం : గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ రాగం : హిందోళం

పల్లవి : ఎంచి చూచితే నివె - యెక్కుడె వాటికంటాను
పంచబాణుని కొలఁదె - భామిని భావము ॥ ఎంచి ॥

చరణం: చిలుకల కొలఁదె - చెలియ ముద్దుమాటలు
నలువంక సఖు లివి - నమ్మరుగాక
కలువలకొలఁదె - కలికి వాడిచూపులు
తిలకించి యెవ్వరు - తెలియరుగాక ॥ ఎంచి ॥

చరణం: చందమామ కొలఁదె - జవ్వని నవ్వుమోము
యిందరు యిది దొడ్డుగా - నెంచరుగాక
గందపు గాలికొలఁదె - కలికి తావియూర్పు
కొందరు దీనినొక - కొండ జేసేరుగాక ॥ ఎంచి ॥

చరణం: పూవుదేనె కొలఁదె - పొలతి మోవితీపు
శ్రీవేంకటేశు డిటు - సేసె గాక
కోవరపుటామని - కొలఁదె యింతి వయసు
సోవల రతులే యీడు - జోడుగాక ॥ ఎంచి ॥

## 3. కంకణ మిదిగో...

గానం : గరిమెళ్ళ అనిలకుమార్ రాగం : మోహన

పల్లవి : కంకణ మిదిగో చూడ - గదరమ్మ, వీర
కంకణ మతనికి గా - గట్టితి నోయమ్మలాలా
॥ కంకణ ॥

చరణం: కన్నెనై యతనిపై వే - కన్నులోయమ్మ
వున్నవేమి సహించి వూర - కుండగదరమ్మ
యెన్ని చెప్పినా మానరు - యేల చల మమ్మలాలా,
నన్నింక పలుమారు - నలయించకురో యమ్మలాల
॥ కంకణ ॥

చరణం: ఒంటి నన్నేకచిత్తాన - నుండనీ(య గదరమ్మ)
వెంటవెంట వచ్చి యేల - వేచేరోయమ్మ
ముంటిమీది తపమున - మునినై యున్నానోయమ్మ
అంటు బాయ నెంతైన - అతనితో నమ్మలాల
॥ కంకణ ॥

చరణం: ఎరవులవారివలె - యేమియు నన్నకురమ్మ
మరులైతినో యలమేల్ - మంగనోయమ్మ
తిరువేంకటగిరి - దేవశిఖామణి
వురముపై నుయ్యాల - లూగేదెట్టె యమ్మలాల
॥ కంకణ ॥

## 4. అన్ని పనులు వెనక

గానం : గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ & ఆర్.బుల్లెమ్మ

రాగం : అభేరి

పల్లవి : అన్ని పనులు వెనక - నైతే అవుగాని
అన్నుదీర జలకము - లాడవయ్య చాలును ॥ అన్ని ॥

చరణం: నీ వక్కడ వేగినంత - నిద్దురగాచితివొ
వావిరి నీ ముఖమెల్ల - వాడియున్నది
ఆవలింత లేటికయ్యా నీ - యలసట తీరుదాక
వోవరి లోపల నిద్దుర - బోవయ్య చాలును ॥ అన్ని ॥

చరణం: వేసరక నీ వెవ్వరి - వీథుల కేగితివొ
ఆసల నీ దేహమెల్లా - అలసియున్నది
వేసట లేమిటికయ్యా, నీ - వేసట దీరుదాక
లేచి పాన్పుపై పవ్వ - ళించవయ్యా, చాలును ॥ అన్ని ॥

చరణం: యిక్కువ దెలిసి నీ - వెవ్వతెను గలసితివొ
దక్కి శోభనగిరీశ - దగగొంటివి
అక్కడి సొలపుదీర నా - యధరమిచ్చే గాని
వొక్కటై రతులఁగూడి - వుండవయ్య చాలును ॥ అన్ని ॥

## 5. ఎంతా సేసినా సేయనీ

గానం : ఆర్.బుల్లెమ్మ రాగం : శుద్ధ సావేరి

పల్లవి : ఎంతసేసినా సేయనీ – యేమాయనే, నా
యంతరంగమెల్ల తా – నై వున్నాడే చెలియా ॥ ఎంత ॥

చరణం: చలము సాధించ తన – చన వియ్యకుండుగాని
కలనైనా గూడకుండ తా – కర్తయటవె
పలుకుబడీనని కో – పముదెచ్చుకొనుగాని
సొలసి దవ్వులనుండి – చూడనైనానీడా? ॥ ఎంత ॥

చరణం: కనుగొనునో యని యి – క్కడికి రాకుండుగాని
మనసున గోరకుండ – మగువా! తా నెవ్వడే
తన సంగములకును – తా కర్తయవుగాని
(మనసు సంగతి కర – మరికలవి గలవే?) ॥ ఎంత ॥

చరణం: చిత్తములోని ప్రేమ వం – చింప తాకర్త గాని
హత్తుకొన్న పులకలు – అణచనౌనటవే
చిత్తజుకేళిని నేడు – శ్రీకృష్ణుండు, నన్ను
క్రొత్తలు చేసితే తన – గుట్టు నే తెలియనా? ॥ ఎంత ॥

# 6. ఏటిపొందు లేటిగుణము

గానం : గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ రాగం : ప్రసూన

పల్లవి : ఏటిపొందు లేటిగుణము – లేటిసవరదనము మనసు
నాటుకొనగ సేయలేని – నటన లేటికే! ॥ ఏటి ॥

చరణం: చూపుచూపు తారుకొనఁగ – చూపులోనె నగవొకింత
చూపి పులకరింపసేయని – సొబగదేటికే!
ఏపుమీరి కోరికలకు – హెచ్చులుసేసి మీదమీద
తాప మందసేయలేని – తమకమేటికే! ॥ ఏటి ॥

చరణం: కదిసినపుడె మేను మరచి – కౌగిలింత చేయొకింత
వదలి కన్నుమొయ్యలేని – వలపదేటికే!
తుదలనైన చెమట గముల – తొప్పదోగి సురతగతుల
సదమదముగఁ దనుపలేని – సౌఖ్యమేటికే! ॥ ఏటి ॥

చరణం: దేహధారియైన ఫలము – తెలిసి వేంకటాద్రివిభుని
మోహ మంద సేయలేని– మురిపెమేటికే!
వూహగలిగి మోవియాని – వొకరి కొకరి మనసులోన
సాహసించి కూడలేని – జన్మమేటికే! ॥ ఏటి ॥

# 7. ఇంత నేర కుండినదే యింతి

గానం : గరిమెళ్ళ అనిలకుమార్ రాగం : సంజీవి

పల్లవి : ఇంత నేర కుండినదె – యింతి
వింత చెలులకూటమి – విడిపించినదె యింతి
॥ ఇంత ॥

చరణం: తనిసిన మగవాని – తమి రేచినదె యింతి
కొనగోటిసోకు లియ్య – కొనజేసినదె యింతి
కనుమూసిన నిదుర – కలలో గూడినదె యింతి
తన నేర్పు పిమ్మట – తలపించినదె యింతి
॥ ఇంత ॥

చరణం: కూడి తెల్లవారుటకు – గుండె బెదరించినదె యింతి
ఆడసేయరాని విన – యాలు సేయించినదె యింతి
వాడు మోము తా గంటె – వడి కళ రేచినదె యింతి
జోడుబాసిన కన్నీరు – జొబ్బిల్లజేసినదె యింతి
॥ ఇంత ॥

చరణం: కన్నెప్రాయము తనకె – జన్నెబట్టించినదె యింతి
యిన్నిటా నెక్కువ నెదురజూ – పించినదె యింతి
యిన్నిటా శ్రీవేంకటేశు – డెనసి కూడినదె యింతి
యిన్నిటా నలమేల్మంగ – యెక్కువయినదె యింతి
॥ ఇంత ॥

## 8. నీకే తగునయ్య మా నెలత

గానం : గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్          రాగం : తిలంగ్

పల్లవి : నీకె తగునయ్య మా - నెలత
గోకులాంబుధిచంద్ర - గోవిందరాజ!          ॥ నీకె ॥

చరణం: బెళుకు నెమ్మేనురా - పిడికెఁడే కౌనురా
నిలువెల్ల నపరంజి - నిగ్గురా
యెల మించు దొరకెరా - యెంత గరకరికరా
కులుకుగుబ్బలరాజ - గోవిందరాజ!          ॥ నీకె ॥

చరణం: గొప్పకన్నులదిరా - కొదమ చన్నులదిరా
చెప్ప జూప రాని (మంచి) - చెలువరా
కప్పురఁపు నగమురా - కస్తూరి మృగమురా
కొప్పునీటులరాజ - గోవిందరాజ!          ॥ నీకె ॥

చరణం: క్రమమెంత యెరుగురా - కలికి క్రొమ్మెరుగురా
రమణిమాత్రమె కాదు - రామరా
రమణీయవాణిరా - రతుల సురతాణిరా
కొమరుసేఁతల రాజ - గోవిందరాజ!          ॥ నీకె ॥

## 9. ఇంతగా జేసితి నన్నింతలోననే

గానం : ఆర్.బుల్లెమ్మ రాగం : మోహన

పల్లవి : ఇంతగా జేసితి న - న్నింతలోననె వోరి
సంతవలపు బేరాల - జట్టికాఁడ రారా
॥ ఇంతగా ॥

చరణం: గంపంత తురుముతోడ - గబ్బిచూపుగన్నుల
గుంపెనగుబ్బలది మే - కులు సేయగా
అంపలేకమాట - లాడే వాపెతోడనె వోరి
జంపువలపు బేరాల - జట్టికాడ రారా
॥ ఇంతగా ॥

చరణం: గుద్దలింపు గులుకుల - కొనవంపు జూపుల
అద్దపుచెక్కులది ని - న్నదలించగా
గద్దరికలికితోడ - కడు బెరయించేవా, వోరి
చద్దివలపు బేరాల - జట్టికాడ రారా
॥ ఇంతగా ॥

చరణం: మెల్లనె మురిపెము ల - మ్మెడి లేతమాటల
పల్లవపాణి చిత్తము - కొల్లగొట్టితివి
వెల్లిగా నన్నేలు తిరు - వేంకటేశుడా వోరి
చల్లువలపు బేరాల - జట్టికాడ రారా
॥ ఇంతగా ॥

# 10. ఇన్నియు కొత్తలు తోచె

గానం : గరిమెళ్ళ అనిలకుమార్          రాగం : వరము

పల్లవి : ఇన్నియు కొత్తలు తోచె - యింతలో చెలి! నీకు
విన్నని నిగ్గు జూచి - వెరపేటి కాయనే
॥ ఇన్నియు ॥

చరణం: పెట్టిన కస్తూరిబొట్టు - పెదవిపై కేల జారె
కట్టిన చెంగావి కెంపు - కన్నుల కేల యెక్కె
పుట్టిన లేజెమటలు - పులక లేమిటికి గప్పె
పట్టిన తామెరమొగ్గ - పద నేఁటి కాయనే
॥ ఇన్నియు ॥

చరణం: నిండిన సైరణలకు - నిజ మేల లేదాయ
పండిన కోరికలకు - ప్రాణ మేల వచ్చె
కొండలలో నెలకొన్న - కోనేటిరాయడు గూడె
ఎండలేని నీడ నీ కిత వేటి - కాయనే
॥ ఇన్నియు ॥

## 11. అవునయ్యా లెస్స తగవాయ

గానం : ఆర్.బుల్లెమ్మ　　　　రాగం : భుజంగిణి

పల్లవి : అవునయ్యా లెస్స తగ - వాయ మరేమి
తవిలి తప్పొకరిది - దండన వొకరిదా
॥ అవునయ్యా ॥

చరణం: దిద్ది నీ చెక్కిట గోరు - తీర్చినవా రుండగా
అద్దము చూచుకొ - మ్మంటే అదే నేరమా
వొద్దికె నీ మోవికెంపు - లుంచినవా రుండగా
అద్ది కప్పురము వెట్టుటె - అదె నేరమా
॥ అవునయ్యా ॥

చరణం: నెరయ నీ మేన చెమట - నించినవా రుండగా
అరసి సురటి విసరితే - అదే నేరమా
సిరిగల నీ కొప్పు - చిమ్మినవా రుండగా
అరుదుగా ముడుచుటే - అదె నేరమా
॥ అవునయ్యా ॥

చరణం: ఎలమితో ని న్నల - యించినవా రుండగా
అలసి వచ్చితి వంటే - అదే నేరమా
అలమేలుమంగ వేంక - టాధీశ కూడితివి
అలుగకు మిక నంటే - అదె నేరమా
॥ అవునయ్యా ॥

## 12. ఎట్టుగలిగె నీ మోహమింతలో

గానం : గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్ రాగం : విజయనాగరి

పల్లవి : ఎట్టు గలిగె నీ మోహ - మింతలో నీకూ
తట్టుబడి తిరిగేవు - తాళుకోరాదా ॥ ఎట్టు ॥

చరణం: మురిపేన కొనగోర - ముద్దుజెక్కుల మీద
వొరసి జీరలు జీర - వువిద నిన్నా
నెరి గురులు జారగా - నిదురకన్నుల లేచి
మరచి దాని పేర - మమ్ము బిలుతుగదరా ॥ ఎట్టు ॥

చరణం: నిండు చెమటలు జార - నిట్టూర్పు లెడలేక
నుండి బడలికలచే - నులికివడుతా
అండ కౌగిటిలోన - అంటిన వాసనలు
మెండుకొని నీ మేన - మేళవించెగదరా ॥ ఎట్టు ॥

చరణం: పగడంపు వా తెరను - పలుగంటి చేతలను
నిగుడి కెంపుల చాలు - నించి నించి
అగపడి కూడితివి - అన్నిటను శ్రీకృష్ణ!
తగిలి జిగిబిగి రతుల - తమకింతుగదరా ॥ ఎట్టు ॥

'శ్రీవేంకటేశ పదములు' ఆడియో
మీ మొబైల్‌లో వినాలంటే ఈ QR Code
స్కాన్ చేసి వినండి.

'శ్రీవేంకటేశ పదములు' యూట్యూబ్
వీడియో ఈ QR Code స్కాన్ చేసి చూసి
ఆస్వాదించగలరు.

- Open the Scan App in your Android Phone
  QR Scan App in Iphone
- Scan this QR Code
- Download the Songs in your Smart Phone

OR

Also you can watch in youtube.

Our channel name is :

Shanthavasanthatrust